## నేటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

కొండాపూర్, జనవరి 23 : కర్ణాటక సంగీత సంప్రదాయంలో అనేకత కృతులు, దివ్య నామ కీర్తనలు, పంచరత్న కీర్తనలను మధుర కీర్తనలుగా మలిచి సంగీత, సాహిత్య రసజ్ఞుల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలను బుధవారం నుంచి మాదాపూర్‌లోని శిల్పారామంలో అన్నవరపు రామస్వామి, సంస్కృతి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శిల్పారామం యాజమాన్యం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 24 నుంచి 28వ తేదీ వరకు 5 రోజుల పాటు కొనసాగే ఆరాధనోత్సవాలలో ఎందరో గాయకులు, సంగీత విద్వాంసులు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం శిల్పారామంలోని ఆంఫీ థియేటర్‌లో సంగీత కచేరీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ముంపు సమస్యల్లేకుండా చర్యలు..

మియాపూర్, జనవరి 23 : వరద నీటి ముంపు సమస్యల్లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో విస్తృతంగా వరద నీటి కాలువల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. డివిజన్ పరిధిలోని దోవ కాలనీలో వరద నీటి కాలువ నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 23 : కూకట్‌పల్లి రంగధాముని చెరువు నాలా అభివృద్ధి పనులతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం రంగధాముని (ఐడీఎల్) చెరువు నాలా అభివృద్ధి పనులను ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, జలమండలి విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంగధాముని చెరువు దిగువన నాలా అభివృద్ధితో స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్, ఇతర బస్తీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేయాలని, ఈ కాలువ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టే వారికి తగిన సూచనలివ్వాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, ఇరిగేషన్ ఈఈ నారాయణ, టౌన్‌ప్లానింగ్ సీపీ ఉమాదేవి, జీహెచ్‌ఎంసీ ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, జలమండలి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

రంగధాముని చెరువు నాలా అభివృద్ధి పనులపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నాలా అభివృద్ధి పనులు చేపట్టాలి..**

వర్షాకాలంలో ఎదరయ్యే ముంపు సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్షనీటి కాలువల అభివృద్ధి, రిటర్నింగ్ వాల్ పనులను చేపట్టాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలపై జడ్సీతో చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబూరావు, ఆపుల రవీందర్‌రెడ్డి, ముద్దం నర్సింహ యాదవ్, పండాల సతీశ్‌గౌడ్ తదితరులున్నారు.

ప్రజా సమస్యలను జడ్సీ అభిలాష అభినవ్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

స్కంధానగర్‌లో కృతజ్ఞతయాత్రలో ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, తదితరులు

# ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా..

**కృతజ్ఞత యాత్రలో ఎమ్మెల్యే వివేకానంద్**

దుండిగల్,జనవరి23: నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్(129) పరిధిలోని రాజీవ్ గాంధీనగర్, స్కంధానగర్, శివాలయనగర్, మస్తానాబిల్డర్స్‌లల్లో మంగళవారం ఆయన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి 11వ రోజు కృతజ్ఞతయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి విషయంలో తనను సరైన నాయకుడిగా గుర్తించిన ప్రజలు అత్యధిక మెజార్టితో ఎమ్మెల్యేగా గెలిపించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, ప్రధానకార్యదర్శి సిద్దిక్, నేతలు ఫీరోజ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**కట్టమైసమ్మ-రేణుకాఎల్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ..**

సూరారం కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ తల్లి జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే వివేకానంద్ మంగళవారం అమ్మవారి ఆలయప్రాంగణంలో ఆవిష్కరించారు. అంతకు ముందు ఎమ్మెల్యే కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గాజులరామారం ఉపకమిషనర్ మల్లారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సంఘం చైర్మన్ మన్నేరాజుముదిరాజు, సూరారం సీఐ వెంకటేశ్వర్లు, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ వెంకట్‌రెడ్డితో పాటు ఆలయక మిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సూరారం కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణికృష్ణ

దుండిగల్,జనవరి23: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషిచేస్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణికృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్‌లోని 25వ వారు సాయిబాలాజీ లే కాలనీలో రూ.21లక్షల నిధులతో అదేవిధంగా 21వ వార్డులో రూ.25లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మంగళవారం చైర్‌పర్సన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణరావు, వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్‌కృష్ణ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన..

శేరిలింగంపల్లి, జనవరి 23: రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని అపర్ణ సరోవర్ జైకాన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం నలగండ్లలో వినూత్నంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యముడి వేషధారణలో రహదారిపై వెళ్తున్న వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు, సీటు బెల్టు లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తు సరక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. సీనియర్ మేనేజర్ రమేశ్ రెడ్డి, హెచ్‌ఆర్ సీనియర్ మేనేజర్ హెమంత్ కుమార్, ప్రాజెక్టు మేనేజర్ హరి బాబు, సీనియర్ ఇంజినీర్లు అనిల్ కుమార్, ఉమామహేశ్వరరావులతో పాటు భారీ ర్యాలీగా అపర్ణ సరోవర్ జైకాన్ కార్మికులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు యముడి వేషధారణలో అవగాహన కల్పిస్తున్న కార్మికులు

# యాదాద్రిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు మంగళవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మిద్దె లబాల్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ నాగరాజుయాదవ్, పోలీస్‌గోవింద్‌రెడ్డి, సాయి తదితరులు ఉన్నారు. – *దుండిగల్, జనవరి23*

## తెలంగాణ హాకీ క్రీడకు ఆణిముత్యం జ్యోతిరెడ్డి

తెలంగాణ హాకీ క్రీడకు జాతీయ జూనియర్ జట్టు క్రీడాకారిణి జ్యోతిరెడ్డి ఆణిముత్యమని హాకీ తెలంగాణ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని జ్యోతిరెడ్డి నివాసంలో ఆమెను కలిసిన ఆయన రూ.20 వేల నగదు ప్రొత్సాహాకాన్ని అందజేశారు. హాకీ క్రీడలో జాతీయ జట్టు జూనియర్‌లో స్థానంను జ్యోతిరెడ్డి కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా హాకీ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, నరాల మహేశ్వరరెడ్డి, జ్యోతిరెడ్డి తండ్రి శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– *శేరిలింగంపల్లి, జనవరి 23*

## సమస్యల పరిష్కారానికి కృషి ..

మాదాపూర్, జనవరి 23: కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నదని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్‌నగర్ వీకర్ సెక్షన్ బస్తీలో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌస్, మహిపాల్ యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాంబశివరావు, బ్రహ్మయ్య, శ్యామ్, లోకేశ్, కృష్ణ నాయక్, రమేశ్ నాయక్, చెన్నకేశవులు, పానుగంటి పర్వతాలు, కార్యదర్శి రామకృష్ణ, రాములు, శ్రీనివాస్, వెంకట్, శిరీష్, సురేశ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

దుండిగల్,జనవరి23: అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి చెరువులో శవమై తేలాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ.రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని తండా-1కు చెందిన మాలోతు బాబునాయక్(39), భారతి దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాబునాయక్ కూలీగా పనిచేస్తుండగా, భారతి దుండిగల్ కమాన్‌వద్ద చిన్న డబ్బాదుకాణం ఏర్పాటు చేసుకుని ఉపాధిని పొందుతున్నది. బాబునాయక్ తల్లి ఆరునెలల కిందట మరణించడంతో సొంతింటిని విడిచి మరోచోట ఇంటిని కిరాయికి తీసుకుని నివాసముంటున్నారు. శనివారం(ఈనెల 20వ తేదీన) రాత్రి బాబునాయక్ మళ్లీ మద్యం తాగి ఇంటికి రావడంతో దంపతుల మధ్యగొడవ జరిగింది. అదేరోజు రాత్రి తాను తనసొంత ఇంటివద్ద పడుకుంటానని చెప్పి బయటకు వెళ్లాడు. అయితే ఆదివారం రాత్రి కూడా ఇంటికి రాకపోడవంతో భార్య భారతి సోమవారం దుండిగల్ పోలీసుకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సోమవారం రాత్రి స్థానికంగా ఉన్న చెరువులో ఓ వ్యక్తి శవం తేలియాడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు బయటకు తీసి పరిశీలించగా మృతుడు బాబునాయక్‌గా నిర్ధారించారు.

## వివాహిత అదృశ్యం

జగద్గిరిగుట్ట, జనవరి23: ఇంటినుంచి వెళ్లిన వివాహిత తిరిగిరాలేదు. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల మేరకు.. రుడా మిస్త్రీనగర్‌లో నమీసా, అలీఖాన్ దంపతులు నివాసముంటారు. కుమార్తె నమీరా(24)కు వివాహమై ఎర్రగడ్డలోత్తగారింట ఉంటోంది. భర్తతో గొడవ జరగ్గా ఈ నెల 17న రుడామిస్త్రీనగర్‌కు వచ్చి 19న ఎర్రగడ్డకని చెప్పి ఇంటినుంచి వెళ్లింది. ఆమె తల్లి ఈనెల 20న కుమార్తెకోసం అత్తవారింటికి ఫోన్ చేయగా అక్కడికిరాలేదని తెలిసింది. దీంతో ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితంలేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా మంగళవారం కేసు నమోదు చేశారు.

## బస్సులో నుంచి పడిన మహిళకు తీవ్రగాయాలు

జగద్గిరిగుట్ట, జనవరి23: ఆర్టీసీ బస్సునుంచి పడిపోయిన మహిళ తీవ్రగాయాలపాలైంది. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాలమేరకు.. పాపిరెడ్డినగర్‌లో నివాసముండే మళ్లీ శ్వరి(45) భర్త చనిపోగా ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని ఓరియెంటల్ ఇన్సూరెన్స్‌లో హౌస్‌కీపింగ్‌గా పనిచేస్తోంది. రోజూలానే మంగళవారం ఆస్‌బెస్టాస్ కమాన్‌వద్ద సికింద్రాబాద్ బస్సు ఎక్కింది. డ్రైవర్ బ్రేక్‌వేయడంతో ఫుట్‌బోర్డు మీదనుంచి రోడ్డుపై పడిపోయింది. తీవ్రగాయాలు అయిన ఆమెను సూరారంలోని ఓప్రైవేటు ఆసుత్రికి తరలించారు. బాధితురాలి కుమార్తె ఫిర్యాదుతో పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

దుండిగల్,జనవరి23: ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన బడాసాహి కొడుకు ప్రసన్నబేజా(31) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ సూరారంలోని ప్రణీత్‌రెడ్డి బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ప్రతిరోజు ఉదయం 9గంటలకు డ్యూటీకి వెళ్లి సాయంత్రం 6 గంటలకు హాస్టల్‌కు వచ్చేవాడు. అయితే ప్రసన్న బేజా ఈనెల 22న డ్యూటీకి వెళ్లకుండా హాస్టల్‌గదిలోనే ఉండిపోగా, తనతో పాటు హాస్టల్‌గదిలో ఉంటున్న వెంకట పతి ఉదయం విధులకు వెళ్లి సాయంత్రం వచ్చే సరికి హాస్టల్‌గదిలో ఉరి వేసుకుని కనిపించాడు. హాస్టల్ నిర్వాహకుడు రమణారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ప్రసన్న తనకు వచ్చే జీతం సరిపోవడం లేదంటూ మానసిక వేదనకు గురై డిప్రెషన్‌లోకి వెళ్లాడని, నిత్యం మద్యం సేవించేవాడని రమణారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## వివాహిత మృతికి కారణమైన భర్తకు జైలు

జగద్గిరిగుట్ట, జనవరి23: అదనపు కట్నం కోసం భార్యను వేధించి ఆమె మరణానికి కారణమైన వ్యక్తి జైలు శిక్ష పడింది. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాలమేరకు.. జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌లో నివాసముండే కారుడ్రైవర్ చింతల సత్యనారాయణ(38)కు స్వప్నతో 2011లో వివాహం కాగా ఇద్దరు కుమారులు సంతానం. వివాహ సమయంలో రూ.80వేలు, 3తులాల బంగారం, ఇంటిసామగ్రి ఇచ్చారు. అయినా సత్యనారాయణ అదనపు కట్నం తీసుకురావాలని తరచూ మద్యం తాగి భార్యను హింసించేవాడు. భర్త వేధింపులు తాళలేక స్వప్న 2016లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసునమోదుచేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. విచారణ అనంతరం కూకట్‌పల్లి మెట్రోపాలిటన్ కోర్టు నిందితునికి మంగళవారం రూ.5వేల జరిమానాతోపాటు 7సంవత్సరాల జైలుశిక్ష విధించింది.

## నేతాజీ పోరాటం చిరస్మరణీయం

నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్లు, నేతలు

జగద్గిరిగుట్ట, జనవరి23: పోరాటంతో స్వాతంత్ర స్ఫూర్తిని రగిల్చిన సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని ఎమ్మెల్యే వివేకానంద్ కొనియాడారు. నేతాజీ జయంతి సందర్భంగా రంగారెడ్డినగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డినగర్‌లో మంగళవారం జరిగిన వేడుకలకు కార్పొరేటర్లు విజయశేఖర్‌గౌడ్, జగన్‌తో కలసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోరాటం ద్వారానే స్వేచ్ఛ లభిస్తుందని నమ్మిన నేతాజీ స్వాతంత్ర్యకాంక్షను పతాకస్థాయికి తీసుకువెళ్లారని కీర్తించారు. ఆయన స్ఫూర్తితో యువత, అన్ని వర్గాల ప్రజలు ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోరారు. సతీష్, శంకరయ్య, జల్దాలక్ష్మీనాథ్, వేణుయాదవ్, లక్ష్మి, చంద్రకళ పాల్గొన్నారు.

● **కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 23:** కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేటలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ జిల్లా అర్బన్ అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి, జన సేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, కార్పొరేటర్ కె.మహేందర్, బీజేపీ నేతలు యాకయ్య, చంద్రశేఖర్ గుప్తా, మనోహర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

● **బాలానగర్, జనవరి 23 :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు ఫతేనగర్ సరస్వతీ శిశుమందిర్‌లో ఘనంగా జరిగాయి. మంగళవారం ఎల్బీఎస్‌నగర్‌లో సరస్వతీ శిశుమందిర్‌లో హిందువాహినీ కూకట్‌పల్లి బాగ్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హిందువాహినీ కన్వీనర్ శివ మనోజ్, ఆదర్శ హిందువాహినీ సభ్యులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, జనవరి 23: నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజగూడ సాయివైభవ్ కాలనీలో ఆయన స్థానిక మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో స్థానికంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీలోని ఎల్లక్ట్రికల్ ఇబ్బందులు, నాలా విస్తరణ పనులు, ఇతర సమస్యలను ప్రస్తావిస్తు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రాదాన్యత క్రమంలో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఖాజగూడ సాయివైభవ్ కాలనీ, సాయి ఐశ్వర్య కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, అసంపూర్తిగా మిగిలి ఉన్న అభివృద్ధి పనులపై అవసరమైన చర్యలు తీసుకోనునట్లు పేర్కొన్నారు. జీహెచ్ ఎంసీ ఈఈ శ్రీనివాస్, డీఈలు రమేష్, విశాలాక్ష్మి, ఏఈ జగదీశ్, ఎల్లక్ట్రికల్ డీఈ గోపాల్, ఏఈ గోపాల్‌లతో పాటు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖాజగూడ సాయివైభవ్ కాలనీలో పర్యటిస్తూ స్థానిక సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తదితరులు

**పర్యటించి..పరిష్కారం చూపుతా..**

మియాపూర్, జనవరి 23 : ఆల్విన్ కాలనీ డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే గాంధీకి విన్నవించారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలుసుకుని వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. కాలనీవాసులతో కలిసి త్వరలోనే డివిజన్‌లో పర్యటిస్తానని సమస్యలను గుర్తించి పరిష్కారం చూపుతానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 'ఎంప్లాయీస్' సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

కుత్బుల్లాపూర్,జనవరి23: కరోనా వంటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసిన మున్సిపల్ కాంట్రాక్ట్, ఔవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్య లు తీసుకుంటామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు సంఘాలు, ప్రజలు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేకు కలిసి వినతిపత్రాన్ని అందించారు. ప్రధానంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగు లు ఎదుర్కొంటున్న 17 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించి ఆయన సమస్య పరిష్కారం కోసం పోరాడుతానన్నారు. లిం గస్వామి, యూనియన్ సభ్యులు ఎల్లయ్య, పెంటయ్య, మధు, సుశీల, బాలయ్య, రవి, జితేందర్, అమృత, సత్యంపాల్గొన్నారు.

# 'వైశ్యులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం'

కొండాపూర్, జనవరి 23 : దేశ వ్యాప్తంగా ఉన్న వైశ్యులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడమే వైశ్య ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని అంతర్జాతీయ కార్య నిర్వహక అధ్యక్షుడు, మాజీ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళవారం హైటెక్‌సిటీలో నిర్వహించిన వైశ్య ఫెడరేషన్ సౌత్ ఇండియా సమావేశంలో ఆయన నేషనల్ ప్రెసిడెంట్ అశోక్ అగర్వాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐఏఎస్ ప్రిలిమ్స్ క్వాలిపై అయిన 26 మందికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.



సౌత్ ఇండియా వైశ్య ఫెడరేషన్ సమావేశంలో ప్రతినిధులు

# మీడియా ప్రతినిధులకు ప్రతిభా పురస్కారాలు

ముషీరాబాద్, జనవరి 23: జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో మీడియా ప్రతినిధులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ బి. శేషశయనారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ మీడియా సంస్థలలో పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. డాక్టర్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి, రామరాజు శ్రీనివాసరావు, బొప్పన నరసింహారావు, కుసుమ బోగరాజు, గోపరాజు రవికుమార్, విజయలక్ష్మి, వెంకట్, దైవజ్ఞశర్మ, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రతిభా పురస్కారాలు అందుకున్న వారిలో గాజుల నాగార్జున, అమృత, అశోకుమార్, అన్సారి, మురళీకృష్ణ, కుమ్మరి స్వామి, సంతోష్‌కుమార్, ఎంవి శివరావు, రామకృష్ణ, మదన్‌మోహన్, రాణిఅనిమోని, ప్రదీప్, మనీశ్‌కుమార్, హరినాథ్‌గుప్త ఉన్నారు.

జీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను సన్మానించిన దృశ్యం

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కొండాపూర్, జనవరి 23 : కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సైబర్ వ్యాలీ, సైబర్ విలేజ్, సంకల్ప అపార్ట్‌మెంట్స్, వసంత విల్లాస్ పరిసరాల్లో, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు న్యాక్ ఎంట్రెన్స్ రోడ్డు పరిసరాల్లో, ఇజ్జత్‌నగర్ విలేజ్, అన్నమాచార్య టెంపుల్ పరిసరాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

**CAUTION NOTICE**

It is hereby informed to the general public that my client P.V.S.N. Raju S/o. P.R. Mohan Raju purchased land admeasuring Ac. 0-70 cents or Ac. 0-28 Gts., in Sy. No. 464 part, situated at Bowrampet Village, Gandimaisamma Mandal, Medchal Malkajgiri District under a registered sale deed bearing document No.9964/2007 and bounded on: North: Ag. Land of Neighbours, South: Ag. Land in Sy.No.464/ part of Smt. K.Vijaya Nirmala, East: 200' Wide Road, West: Ag. Land of Neighbours Land. Along with the said land my client also purchased land admeasuring Ac. 1-30 cents or Ac. 1-12 Gts., in Sy.No. 464 part, situated at Bowrampet Village, Gandimaisamma Mandal, Medchal Malkajgiri District under a registered sale deed bearing document No.9965/ 2